క్లుప్తంగా

విరాళం



నర్మెట: మండలంలోని హన్మంతాపూర్ గ్రామంలో మేనెల 4,5వ తేదీల్లో నిర్వహించే బొడ్రాయి పండుగ మూడో వార్షికోత్సవానికి ఎంపీపీ తేజావత్ గోవర్ధన్‌నాయక్ రూ. 50 వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ బొడ్రాయి పండుగను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పండుగ అంజయ్య, చల్ల అంజయ్య, అశోక్, సిద్ధిరాజయ్య, రమేశ్, నరహరి, పాపన్న, యాదగిరి, చందర్, కృష్ణమూర్తి, రవి, అంజయ్య, కుమార్, వెంకటయ్య, రాజు, సుధాకర్, శాంతిబాబు, హరిబాబు, నరేష్, కొమురయ్య, శ్రావణ్ పాల్గొన్నారు.

కరాటేలో పల్లగుట్ట విద్యార్థుల ప్రతిభ



చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన చిర్ర అకిరనందన్, చిర్ర గౌతమ్ సిద్ధార్థలు కరాటే పోటీలో గ్రీన్, బ్లూ బెల్టులు సాధించారు. గ్రామానికి చెందిన సెనెర్జియా గ్రూపు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు డాక్టర్ చిర్ర సుమన్–హరీష దంపతుల కుమారులైన విద్యార్థులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. గురు కరాటే అకాడమీలో కరాటే శిక్షణ పొందుతున్నారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో గ్రీన్, బ్లూ బెల్టులు సాధించి నిర్వాహకుచే సర్టిఫికెట్లను అందుకున్నారు. కాగా ఆదివారం వీరిని చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు, సెనెర్జియా గ్రూపు నిర్వాహకులు జీడి జాన్, చిర్ర వెంకటేశ్వర్లు అభినందించారు.

మోదీని మూడోసారి పీఎంను చేయండి



లింగాలఘణపురం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మూడోసారి పీఎంను చేయాలని ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చౌదరిపల్లి సతీష్ కోరారు. ఆదివారం మండలంలోని సిరిపురంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల కార్యదర్శి గణేష్, నాయకులు శ్రీనివాసు, ఉపేందర్, వేణు, మల్లేశం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం



రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామంలో ఆదివారం బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ రమేశ్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సీసీ రోడ్డు వేశారు.. సైడ్ బర్మ్ మరిచారు



చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ సమీపంలో నుంచి బొంతగట్టు నాగారం వెళ్లే మార్గంలో కట్టమీద కొద్ది నెలల క్రితం సీసీ రోడ్డు వేశారు. నెలలు గడుస్తున్నా సైడ్ బర్మ్ (రోడ్డుకు ఇరువైపుల మొరం) వేయకపోవడంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. కట్ట మీద ఎదురెదురుగా వాహనాలు వస్తే ఒక వాహనం రోడ్డు దిగే క్రమంలో అదుపుతప్పుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా సైడ్ బర్మ్ వేయించాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



స్టేషన్‌ఘన్‌పూర్: ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు



చిల్పూరు: పల్లగుట్ట సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు



చిల్పూరు: మల్కాపూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ జెడ్పీఎస్ఎస్‌లో నాలుగు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు తిరిగి అదే పాఠశాల వేదికగా ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆద్యంతం అపూర్వంగా, ఆత్మీయంగా సాగింది. తాటికొండ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి పదో తరగతి బ్యాచ్‌కు చెందిన(1984–85) పూర్వ విద్యార్థుల సమ్మేళనం కావడం, దానికి ముఖ్య అతిథిగా ఆమె భర్త, ప్రస్తుత వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి హాజరు కావడం విశేషం. 40 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న బాల్య స్నేహితులు పాఠశాల వేదికగా కలుసుకుని ఒకరినొకరు కరచాలనాలు చేసుకుంటూ యోగక్షేమాలు తెలుసుకుని ఉత్సాహంగా గడిపారు. అదే విధంగా చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ బాల్య స్నేహితులు సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌమిత్రి ధర్మాచార్యులు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు, తాటికొండ తాజామాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, శోభ, సమ్మక్క, వనజ, శైలజ, రజిత, గోవిందు ఆనందం, లక్ష్మణాచారి, సిద్దుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లగుట్ట, మల్కాపూర్‌లో..

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట, మల్కాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2003–04 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పల్లగుట్టలో ఆర్గనైజర్ మారపాక రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పుట్ట కిరణ్‌రెడ్డి, ఊరడి శ్రీనివాస్, బొట్టు వెంకటేష్, ఇసురం జగన్, బాల్నె శ్రీనివాస్, పల్లె రవి, భూక్య శ్రీనివాస్ పాల్గొన్నారు. మల్కాపూర్‌లో నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంక్షేమ పాలనతో పార్టీలో చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో శ్రీహరి, కావ్య

లింగాలఘణపురం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పాలనతో అనేక మంది పార్టీలో చేరుతున్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని వనపర్తిలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య వారందరికి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో వనపర్తి మాజీ సర్పంచ్ శ్రీధర్, జీడికల్ మాజీ సర్పంచ్ రాజు, వనపర్తి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చంద్రయ్య, యాకుబ్, మోతీలాల్, నర్సిరెడ్డి, సంతోష్‌రెడ్డి, నాగరాజు ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, నాయకులు నాగేందర్, గణపతి, ఆంజనేయులు, గంగాదర్, రాజు, శ్రీనివాసు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



పొన్నాల లక్ష్మయ్యను సత్కరిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుదీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.కుమార్‌గౌడ్ స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందజేసి అండగా నిలిచిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అన్నదాతలకు అనేక కష్టాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పొన్నాలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వై.కుమార్‌గౌడ్, ధర్మపురి శ్రీనివాస్, దొనికల రమాదేవి, నూనెముంతల యాకస్వామి, కోళ్ల సురేష్ , సతీష్, కొడిదేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉప్పల మల్లన్న జాతర



అగ్నిగుండం దాటుతున్న శివభక్తులు



వసంతోత్సవంలో పద్మశాలీలు

దేవరుప్పుల: మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉప్పలమల్లన్న జాతర శివనామస్మరణంతో అగ్నిగుండాలు, వసంతోత్సవంతో ఆదివారం ముగిసింది. తెల్లవారు జామున పూజారి పెద్దాపురం వెంకటేశ్వరశర్మ పర్యవేక్షణలో అగ్నిగుండం నిర్వాహకుడు బిట్ల కొండయ్య ఆధ్వర్యంలో పద్మశాలీలు శివపార్వతుల విగ్రహాలతో కొలిమినిప్పుల మధ్య దాటుతూ తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. కోర్కెలు తీర్చాలని.. తీరిన భక్తులు సైతం అగ్నిగుండాలు పెద్దఎత్తున దాటారు. అనంతరం శివపార్వతుల విగ్రహాలతో ఎదురుకోళ్ల తరహాలో వసంతోత్సవంలో రంగులు చల్లుకున్నారు. అనంతరం వేదబ్రాహ్మణులు దాచపల్లి నవీన్‌శర్మ, కోడూరు ప్రశాంత్‌శర్మ ఆధ్వర్యంలో విగ్రహాలను ఆలయంలో ప్రదక్షిణలు చేయించి గర్భగుడిలో కొలువుతీర్చారు. ఈ సారి అధిక సంఖ్యలో గ్రామ ఆడపడుచుల రాకతో 25 ఏళ్ల నాటి జాతరకు శోభ సంతరించుకుంది.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం



బచ్చన్నపేట: కొన్నె గ్రామానికి చెందిన కలకుంట్ల జ్యోతి–పోచయ్య దంపతుల కూతురు వివాహానికి సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ హాజరై వధువరులను ఆశీర్వదించి రూ.5 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎలికట్టె శ్రీనివాస్, భిక్షపతి, నరేష్, స్వామి, రాములు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..



స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాణాల లక్ష్మి, చల్లా భిక్షపతి, బాణాల అగాధం, పండుగ గట్టయ్య, దాసరి చంద్రయ్య కుటుంబాలను వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున మొత్తం రూ.25వేలు సాయం అందజేశారు. అదేవిధంగా నిరుపేదలైన భిక్షపతి, చంద్రయ్య కుటుంబాలకు 50 కిలోల బియ్యం కూడా అందించారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, ఉపాధ్యక్షుడు గుండె యాదగిరి, నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నేడు (సోమవారం) సాయంత్రం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్‌తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు రానున్నందున మండల పార్టీ శ్రేణులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

పాలకుర్తి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పాలకుర్తిలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీ అభ్యర్థి కావ్య గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



సమావేశంలో పాల్గొన్న రాహుల్

జనగామ రూరల్: అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా ఇన్‌చార్జ్ డెంకని రాహుల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు మేలు జరగాలంటే, సంక్షేమ పథకాలు చేరువ కావాలన్నా దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఆరు గ్యారెంటీలపై ఇంటింటా ప్రచారం చేయాలని అన్నారు. నాయకులు కార్తీక్, ధీరజ్, శ్రవణ్, ప్రేమ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



దేవరుప్పుల: మొక్కులు చెల్లించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



బచ్చన్నపేట: పూజలో పాల్గొన్న ప్రశాంత్‌రెడ్డి

దేవరుప్పుల: గ్రామీణ ప్రాంతాల్లో దుర్గామాత ఉత్సవాలతో పూర్వపు బంధు, మిత్రుల సత్సంబంధాలు పునరావృతమవుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి, ముస్‌పహాడ్‌లో దుర్గామాత ఉత్సవాల్లో ఆయన పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాకీర్, మైనార్టీ నాయకుడు షబ్బీర్, పారుపెల్లి శ్రీనివాస్, జోగు యాకన్న, కడియం బక్కయ్య, సీత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్కూర్‌లో..

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్ గ్రామంలోని దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా పలువురు నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం దుర్గామాతకు నాగవెల్లి నిర్వహించి జంతు బలులు ఇచ్చారు. అందరూ వ్యవసాయ బావుల వద్దకు వన భోజనాలకు వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, గంగం సతీష్‌రెడ్డి, కోనేటి స్వామి, పర్వతం మధుప్రసాద్, నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, విద్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ వెంకటేశ్వర్లు మృతి తీరని లోటు



వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఓదారుస్తున్న ఎర్రబెల్లి

దేవరుప్పుల: బీఆర్ఎస్ మండల నాయకుడు మేడ వెంకటేశ్వర్లు అకాల మరణం ఆ కుటుంబంతోపాటు పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని సీర్మాల ఎంపీటీసీ సభ్యురాలు మేడ కళ్యాణి భర్త వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతదేహానికి ఎర్రబెల్లితోపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు సైతం పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ రాజకీయ నిబద్ధతతో ప్రజాసేవ ధృక్పథం కలిగిన వెంకటేశ్వర్లుకు ఉజ్వల భవిష్యత్ ఉన్న నేపథ్యంలో హఠాన్మరణం పొందడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ కంటతడి పెట్టడం కలిచివేసింది. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి, జెడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషం, మాజీ ఎంపీపీ సోమన్న, వంగ అర్జున్, వైస్ ఎంపీపీ విజయ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు గొడుగు సుజాత మల్లికార్జున్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దయాకర్, రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్ తదితరులు ఉన్నారు.

సంతాపం

వెంకటేశ్వర్లు మృతి పట్ల బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేశ్ వేర్వేరు ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పరామర్శ

కొడకండ్ల: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఎం తండాకు చెందిన భూక్య సోమన్న కుటుంబసభ్యులను ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. భాదిత కుటుంబసభ్యులను ఓదార్చి అండగా ఉంటామని తెలిపారు. మార్కెట్ చైర్మన్ రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, అభిమన్‌గాంధీనాయక్, వెంకటేశ్వర్‌రావు, తుకారాం, సేవ్యనాయక్ ఉన్నారు.

పార్టీకి పూర్వవైభవం రావడం తథ్యం



స్టేషన్‌ఘన్‌పూర్: ఛాగల్లు నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



రఘునాథపల్లి: కంచనపల్లి నుంచి..



జఫర్‌గఢ్ వడ్డెగూడెం నుంచి..



చిల్పూరు: లింగంపల్లి నుంచి..

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో పటిష్టంగానే ఉందని, పార్టీకి తిరిగి పూర్వ వైభవం రావడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, జిల్లా నాయకులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం గణేష్ అన్నారు. హనుమకొండలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఛాగల్లు నుంచి కనకం గణేష్, తానేదార్‌పల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో వివిధ వాహనాల్లో తరలివెళ్లగా జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. నాయకులు అక్కినపెల్లి బాలరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, ఇనుగాల నర్సింహారెడ్డి, అన్నెపు ఐలయ్య, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, చేపూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్‌షోకు తరలిన పార్టీ శ్రేణులు

చిల్పూరు: బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ గెలుపుకోసం ఆదివారం హనుమకొండలో నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షోకు మండలంలోని లింగంపల్లి గ్రామం నుంచి పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు.

జఫర్‌గఢ్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండలో మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల నాయకుడు తాటికాయల వరుణ్, గుడ్డెటి స్వామి, ముడికయాకరాజు, బొడ్డు నరేందర్, శేఖర్, ఇల్లందుల రాజు, బల్లెపు రవి, మేస్త్రీ యాకయ్య నాగరాజు తదితరులు ఉన్నారు.

రఘునాథపల్లి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం హనుమకొండలో నిర్వహించిన రోడ్‌షోకు మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు వారాల రమేష్, గవ్వాని నాగేశ్వర్, ముసిపట్ల విజయ్, దొనికల రమాదేవి, బొంగు ఐలయ్య, మడ్లపల్లి సునిత, కొడిదేటి శంకర్, మోరె మోహన్‌రావు, యామంకి కృష్ణ, పయ్యావుల రవి, తదితరులు ఉన్నారు.

జేఈఈ ర్యాంకర్‌కు సన్మానం



జనగామ రూరల్: జేఈఈ మెయిన్స్ పరీక్షలో 2,253 ర్యాంకు సాధించిన సంగీతతోపాటు తల్లిదండ్రులు బానోత్ జితేందర్–పద్మలను జిల్లా లంబాడీ హక్కుల పోరాట సమితి, అల్ ఇండియా బంజారా సేవాసమితి, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూడు లక్ష్మణ్, చందు, స్వామి నాయక్, కౌన్సిలర్ అనిత, వెంకటేష్, వెంకన్న, సురేష్, రవి, జ్యోతి, రజనీ బాయి శ్రీరామ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం.. ప్రమాదాలు



బచ్చన్నపేటలో రోడ్డుపై ధాన్యం

బచ్చన్నపేట: గ్రామాల్లో రోడ్లపై ధాన్యం కుప్పలు పోసి ఆరబోస్తుండడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక ప్రదేశంలో రోడ్డుపై ధాన్యం ఆరబోయడంతో ప్రమాదాలు సంభవిస్తున్నా కుప్పలు పోసేవారి తీరు మాత్రం మారడం లేదు. రోడ్డుపై ధాన్యం కుప్పలను పోసి వాటిపై నల్లటి పరదాలను కప్పుతుండడంతో రాత్రి వేళలో కుప్పలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ధాన్యంపై నుంచి వెళ్తున్న వాహనాలకు బ్రేకులు వేస్తే అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ధాన్యం కుప్పల వల్ల మండలంలోని నారాయణపురం గ్రామంలో ఒకరు, పోచన్నపేట శివారు కాశీనగర్ వద్ద ఒకరు ఇటీవల మృతి చెందారు. ఈ విషయంలో ధాన్యం కుప్పలు పోసిన వారిపై తగు చర్యలను కూడా తీసుకున్నారు. అయినా వరి కోతల సీజన్ వస్తే రోడ్లపైనే కుప్పలను పోస్తున్నారు. సంబంధిత అధికారులు రోడ్లను పరిశీలించి ధాన్యం కుప్పలు పోసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.